# గురువంటే గురువు

పల్లవి : గురువంటే
గుహ్యమైనది బోధించే వాడు
బంగారు భవితకు
మార్గం చూపే వాడు ..బంగారు.. ..గురువంటే..

చరణం: చిట్టి పొట్టి కన్నా అంటూ
లాలించే అమ్మే గురువు ..చిట్టి..
పలక బలపం లేకుండానే
మాటలన్నీ పలికే చదువు ..పలక..
అమ్మంటే తొలిగురువేరా
అవనికంత వెలుగేలేరా ..అమ్మ..
అవనికంత వెలుగేలేరా ..గురువంటే..

చరణం: వేలు పట్టి నడిపించే
నాన్నేరా రెండవ గురువు ..వేలు..
ఆట బొమ్మ కొనియిచ్చి
ఆడించే ఆటల చదువు ..ఆట..
క్రమశిక్షణ అలవరిచే
నాన్నే నీ బ్రతుకుకు వెలుగు ..క్రమ..
నాన్నే నీ బ్రతుకుకు వెలుగు ..గురువంటే..

చరణం: అక్షరాలు దిద్దించే
మాష్టారే కద నీ గురువు ..అక్షరాలు..
జీవితాన నిలబెట్టుటకు
చేతిని అందించే చదువు ..జీవితాన..
ఆ చదువును బోధించే
మాష్టారే కద నిజ గురువు ..ఆ చదువును..
మాష్టారే కద నిజ గురువు ..గురువంటే..

రచన
వి.నాగమూర్తి

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com